చ. ధృతివిజితాసుహృన్నృపసుమతీ! సుమతీ! సితకీర్తిధూతరా
జతగిరిశంఖ! యేరికి వశంబగునే సుమనోభవాసభా
శితాసురసాల విస్ఫురణఁ జెల్వగునిర్మలి నాప్సరస్తతిన్.
క్షితిఁ జెలువొందు నందనముఁ గేరెడు కేళివనిం గణింపఁగన్.

క. నాళీకనాళపారణ, పాళీకమనీయపక్షపవమానచల
న్నాళీకయుతమదాళీ, నాళీకలకేళికితి వెలరుఁ గొలఁకుల్.

కవిరాజవిరాజితము.

శ్రీరుచిరసారఘన సారకరపర తరువాటికములు భూరితరసౌరభములం గా
సారసరసీజ సముదార మధుపూర మదగౌరవ వికారసువిహారిమధులిట్ప్రకరం
దారవవినోదముల హారిహిమవారియుత సారణులతేరముల జారుతెగసూనా
గారములచేరువలఁ దోరపుసమీరణకిశోరములఁ గేళివనధారుణి జెలంగున్.

చ. మృదులసరోరుహచ్ఛద హరిన్మణిభాజనరాజి వాఃపృష
త్పదమలమౌక్తికంబులిడి జక[illegible]గఁ జెందొవచేతులూన్చి ష
ట్పదయువతీసుగీతికలఁ బైఁబయి నారతులెత్తఁగోరుచుం
దుదురను వాసరంబుకు నినుండనినీకు వనోర్విఁ బద్మినుల్.

చ. పనిఁబడి నృత్యథంబెఱసి భవ్యతరుల్ సుమనోభిరామతన్
గొనకొనియుండ వానియులఁగొమ్మలనంటినపల్లవప్రబం
బునొగలఁ జేయుచున్ బుతువిభుండనుపంగవనప్రియావళీ
ఘనభటసంఘముల్ వెలయుఁగా దెసహాళి కలనిస్వనాగ్భటిన్

మ. లలి లాలించి మరుద్విటుండు శుకాలాపాలిగేలీ వస
నిలయాంతర్గతవల్లికానవపురంధ్రీజాతిగుచ్ఛస్తనా
వలిపై వ్రాలినలీనఝుంకృతుల రవ్వం బెట్టి యూటాడుము
గ్ధలు పాత్రీథాధిక భావసంగతు లెఱుంగన్నేర్తురే యిచ్చటన్.

ఉ. భూపవరేణ్య కేళివనభూపవమానకిశోరసంచల
న్నీపవనీపరాగతతి నిర్మలధర్మలసత్సుధామయూ

ఘోపలవేదికన్ గోరసి యుండు వియోగులకంగజాతసం
తాపనివారకంబయి నితాంతసుఖంబిడు చంద్రికానిశన్.

ఉ. కూడి కెలంకులన్న శుకకో ముఖకోయలమూఁక నాడువా
డోకుఁగ వాడికోరి విర్వులతూపులచొత్తము పచ్చవిల్లుచే
దోమఁగఁ దానదృశ్యత గుకురోకని శంబరభంజనుఁడు వేఁ
టాడువనోర్వి గర్వి మృగాకులకున్ భయమావహిల్లఁగన్.

మ. తలిరుంజాయపసిండిపూలల సముద్యత్కేళివ్యూహకా
హాలనాదార్భటిఁ గీరతోరణ సమూహవ్యాప్తివా తోద్గళ
త్కలికానాకిస్ఫురదగ వల్లికల హృద్యంగైవసివిధ్వయూ
ఫలలామాధ్య్వ భవత్సభాభవన సౌభాగ్యముఁ దెల్పుంజుమీ.

క. ఇనధామభవత్కేళీ, వనధారుణిఁ బొగడునేర్పు వరలదుగరళా
దనధాతాపితులకైనవ, చనఘాటిన్ మిమ్ము బోటిజనులకువశమే.

క. అనివనవిభవము బొగడ న, వనిరుపమానోక్తి కలన వనపాలురుదా
వినివిని పటుసమికవనీ, వనివాతరిపుస్పృహుఁడు రాజపీరుండంతన్.

క. ఆధోరణాగ్రణి నిజా, జ్ఞాధారణకుశలుఁడైన లసజ్జగతెభా
రాధారసప్తకులగో, త్రాధరసమశక్తి బంధురము సింధురమున్.

ఉ. చెంగటఁ దెచ్చి నిల్పఁబొలిచెం గటదానలుఠత్ప్రమత్త సా
రంగము బుష్కరాంబుకణరాజి నిరంతరరాజమాన సా
రంగ ముదగ్రశోణరుచి రాంకవదీప్తకుథాభిరామ సా
రంగ మనూనకౌతుక తరంగిత సర్వజనాంతరంగమై.

మ. ద్విరదోత్తంసము నెక్కి చెచ్చెర ధరిత్రీమండలాఖండలుం
డరుదెంచె న్గదరక్త రాంకవరుచిప్రాంచత్తటితాలి బం
ధురదానోదకవృష్టి ఘీంకృతిరవానూన స్ఫురద్గర్జఁ జూ
పరకాసింధురమ భ్రవిభ్రమముఁ దెల్పం గాఘనాధ్వంబునన్.

చ. కరిచరణోద్ధతిం బుడమిగ్రిక్కిఱదల న్నిజకేళికావనీ
సరసిఁజనంగమౌళిఁ దగెఁ జంపకపుష్పరజంబు గంధపుం
గళువలియచ్చనైదిర లగం దనుడాయఁగవచ్చు తేఁటికిన్
గరమనురక్తి మున్ను పదగాఁగనకాం శుకమంపెనోయనన్.

ఉ. అనరలోకలోకహితుఁ డాశ్రితచక్రిమనోనుమోద సం
ధానకరాత్మతేజ మహితక్షితిభృత్తిమిరాపనోదనం
బై నవపద్మినీసముదయంబలరింపఁగఁ డాసెఁ గేళికో
ద్యానమనూననూన నికరాసవమాద్యదళీనగానమున్.

ఉ. డాసిగజంబుడిగ్గి నికటద్రుమ హర్మ్యవిటంకి సంగతో
ద్భాసిలతావధూజనము భవ్యతరద్విజలోకవాక్యహా
ళీసహితంబుఁ గామది దలిర్చెను భావిఫలప్రదీపితో
ల్లాసముతోడఁ జల్ల విరుల న్నిజమౌళిఁ బ్రియాళిపాళులన్.

క. ఆలోకనములు గేళివ. నాలోకన కౌతుకంబునై వెలయు ధరి
త్రీలోలాక్షీ రమణుండు, డాలోవనిలోనికరుగ నప్పుడు ప్రియమునన్.

క. ఆరామపాలురందొకఁ, డారామాంగ భవమూర్తి కనియె నఖండ
శ్రీరామాధిరమణగను, మారామావనివిలాస మతిముదమొదవన్.

సీ. ఛవిమత్తరోలంబ మృదుగీతికాలంబ నవలతాంతకదంబ భవనపాళు
లివి రసాలపటీర హింతాలఖర్జూర కగవీరఘనసారతరువరంబు
లివి మానసమరాళి యువతిగరుల్లోలజలజోత్పలవిశాల సరసులివియు
లివి మాధవీకుంద మృదుమల్లికాబృంద నిరుపమానమరంద నిష్యందరంబు
లివి సుధాకర కాంతాతిహృద్యవేది, కాసమావృత పరిసరా ఖండవకుళ
సుమరజఃపుంజములటంచు సూక్తికలన, నవనివిభునకుఁ దెల్పెనయ్యవసరమున.

మ. సరససమీరణాంకుర వశంబునఁ గంపితయై మరందశీ
కరనవఘర్మవారి దొలక న్విటిగాత్రులఁ గొమ్మయోర్తు వి
స్ఫురదళినీ కటాక్షములఁ జూడదు నూనపరాగచేలయై
సరసమరావిభుండలరెఁ జారుఫలస్తన భారనమ్రితన్.

మ. మహికాంతుండిటులాత్మకేళి వనసీమావైభవాలోకనో
త్సహనుండై మృదుమల్లికాసుమలతా సౌరభ్యలక్ష్మీవల
త్సహకారద్రుమవేదిపైనిలిచె శశ్వద్గంధవాతాంకురా
పహృతాధ్వశ్రముఁడౌచుఁ జెంగటవనీపాలుం దమంగొల్వఁగన్.

అంత.

సీ. అనువుగా మస్తకంబునజటాజూటంబు గురువిందమకుట విస్ఫురణఁ జూప
నిటలస్థసురధునీతట మృత్తికోర్ధ్వపుండ్రిలత చందనరేఖ చెలువుబూన

మైవన్నె దొరసి వక్షోవనమాలిక ల్నవతారహార గౌరవము దెల్పఁ
గటిమండలీబద్ధ ఘనతరైణేయంబు గురుచిత్రపరిధానగరిమ మెఱయ
ననిలమేళన సప్తస్వరానుగీతము, మానస్మృదుతంత్రి కాసితమహతిఁ దాల్చి
నాకమునుండి నారదుండరుగుదెంచె, రాజసంబున గౌరవరాజుకడకు.

క. రంగగు నారదముని యను, రాగనిమగ్నాత్ముఁ డగుచుఁ బ్రవిమలమణిశో
భాగురుపీఠి నలమహా, భాగురుచిరమూర్తి నునిచి పార్థివుఁడంతన్.

క. సముపాత్తభక్తి మెయిన, ర్ఘ్యముఁ బాద్యమొసఁగి కుశలమరయుచు మహా
ద్యముఁ బారదరుచిమునిస, త్తముఁ బాథోధిశయనాంఘ్రి తత్పరహృదయున్.

మ. లలితారూఢతపఃకళాసురుచిరాలంకార మౌనీశ్వరో
త్పలినీమిత్ర! భవద్గుణోత్సుకతఁ గూర్పంజాలె నీరాకమో
దులకుంబోవుదు రింకువచ్చితి మహాత్మా! దర్శనం బిచ్చుటన్
ఫలమత్యంతము నొందెఁగాదె మముబోఁట్లన్ ధాత్రి నూహింపఁగన్.

చ. సమధికభోగభాగ్యములు సాగరజాధగజాధపాధనా
సములు జనాసవాసవ నిశాంతము లాసురయక్షకిన్నర
ప్రియములు ఖగాంగణంబులున్ దిగధరాజపురంబులు కావకాభిగ
మ్యములుగదా! గదాధరపదాంబురుహస్తుతిపూజనాదరా.

ఉ. ఆదరణీయవైభవ సమన్వితమైనది లోక మెల్లియో
నాదరహాసభాసివదనంబున నమ్ముని పల్కె విశ్వధా
త్రీవయితేంద్ర! యోగ్యడెలఁ దిగ్విమ్మెరి మానవలోకశక్రనా
మోదరసంబు చిత్తమున మున్నదయిఁ బఁగడిగ్గి యొక్కవోన్.

శా. సాంద్రకాంతాధిప! గాంచితిం ద్రిభువనైకస్తుత్యసామ్రాజ్యము
ద్వీకరంరార్పితహారనాయకమణి శ్రీఁబోల్చు మాణిక్య శో
భాక్రాంతాలయగోపురావరణ హర్మ్యద్వారకన్ భక్తరా
జీకశ్యాణ కరప్రదీప్తగుణ లక్ష్మీద్వారకన్ ద్వారకన్.

ఉ. కాపురమప్పురీయోధనునుకాన్పున కాపుర ముజ్జ్వలన్మణీ
గోపురదీధిస్థగిత గోపురమున్ మదకాలుమాటరే
ఖాపురగ సద్ధిరాజగలకాపుర మాపటిపూలిణీ సాటిగా
నోపురహింగణింపఁగఁ దదున్నతిఁ బన్నగ భర్తజాలునే.

ఉ. భాసురవజ్రకోటి రుచిభారధురంధరమై యసంఖ్యరం
భాసురసాలకానన సమంచితమై బహుదానరత్నరా
డ్వాసితమై నితాంతగుణవర్గవిబోధిత నీతికాటప
ట్టై సొబగొందు ద్వారవతి కాసురరాజపురంబు సాటియే.

ఉ. ఆనగరంబు సాటిమిగ దా నగరంబు జగంబునందు నే
గానఁ గణించి శ్రీవిభుని గానగధారి ముఖంబు దత్కథా
గానగరిష్ఠమై యలరఁగా నగభేదను వీటనుండి నే
గానఁగ నేఁగఁదా మనపుఁగాన గణేయదయామయాత్ముఁడై.

క. డాయనరుదెంచి మునివరు, డా! యనఘ యటందు నన్ను నర్చావిధులం
బాయనికుతూహలతనా, థా యని బద్ధాత్ముఁ జేయఁ దలఁకొని నేనున్.

సీ. మొగులుచాయలవాని బగడంబు జగడంబుఁ దెగడు కెమ్మోవి సోయగమువాని
వెడఁదవక్షమువాని వెలిదామరల నోముఁగల సోఁగకనుదోయి చెలువువానిఁ
బసిఁడిపుట్టమువాని బలురక్కసులపెంపు నలయింపుకలుముంపు టలుగువానిఁ
దళుకుచెక్కులవాని నెలసంచు నలయించు చూరిపంపులేనవ్వు మోమువాని
గొల్లయిల్లాండ్రయిండ్లలో గొల్లలుగను, జున్నువెన్నలు మ్రుచ్చిలితిన్నవాని
గొలుచువారలతలపులో మెలఁగువానిఁ, బచ్చవిలుకానితండ్రి వాసుప్రిచ్చిపొగడి.

ఉ. కాంచితి శౌరిచెంత మణికాంచికలాపకనత్కటీతటీ
కుంచితవార్ధికాంచి వలికుంతలఁ గాంత లతాంతగుచ్ఛకో
దంచదురోజమండల దృగంచలచంచలతా ధరీభవ
చ్చంచలఁ బల్లవాధర రసాధర కాంతసగాత్రి నొక్కతెన్.

క, కనుఁగొని మునుఁగొనిగూడుచు, దనుజవినిర్దళన! వనజదళనయన! ముకుం
ద నగోద్ధర యాకుందర, దన యేకంపతులకూర్మితనుజాతయొకో.

క. అవనజాక్షుఁడు మునికుల, పావన! యిది సీరికన్య భవ్యనయశ్రీ
లావణ్యాధన్య సుగుణాల, తావాల సతిమతల్లికా భగణామిలన్.

క. కుందరదన శశిరేఖయు, నా దనగు సుమా విధాతృవందన యనవా
నందమిరవొంద నానక, దుందుభిఁదఘని యాజ్ఞ దొరకొని నేనున్.

క. జలనిధివేలారశనా, వలయాధిప నిన్నుఁ జూడఁదెచ్చితి వినుమా
గలదొకహిలోపదేశం, బలఘుతరా మోదమొసఁగు నది నీమదికిన్.

చ. పలువుర యక్షకింపురుష పన్నగకిన్నర రాజకన్యల
న్గలితవయోవిలాస శుభలక్షణధన్యల నాకలోకకాం
తల నసితాలకాంతల సదా వసుధాధర! జూచినాఁడ నే
చెలువల సీరికన్య తులఁ జెప్పఁగఁ జూపఁగఁ జాలనెయ్యెడన్.

క. జలజారిషోడశాధిక, కళ యలకాధిపునవాధికనిధానము బూ
విలుతుని యారవబాణము, జలదంగైకొనని మెఱపు సకియ దలంపన్.

ఉ. కుత్తుకబంటినీటఁ దమిఁ గుంది వివర్తతఁ బంకసంభవో
ద్వృత్తి సదా వినీతియ వహించుటఁ జేసి లతాంగివక్త్రసం
పత్తికి సాటివత్తునని బన్నము జాలదుగాని సౌరభా
యత్తము సంతతద్విజకులాస్పదము న్సరసంబుగాదొకో.

చ. కలికికచాళితోఁ బెనఁగి కంధరము న్సుఖవర్ణహీనమై
తోలఁగక గబ్బిగుబ్బగవతో నెదిరింపఁగ బల్మి నెత్తుగొం
చలవుఁ బోవఁగా నదిగశాంగకవైఖరిఁ దాల్పఁ బూని బె
గ్గిలి యటవచ్చియున్నయి తగెన్నలనాముఖలక్ష్మిఁ బ్రాపునన్.

క. చెలితను జఘనోన్నతి స్థిరత, ములు నోము నెఱుంగు ముత్తెములువన్నెలతో
నిలతో గోయిలతోవ, న్నెలతో నెలతో దురంబు నెరపు న్నరపున్.

క. తమ్ములు వికాసలక్ష్మిన్, దమ్ములు నయనములు వారిదమ్ములుగుచిభే
దమ్ములలరు నెతిరులు ప, దమ్ములు మృదులారుణచ్ఛదమ్ములు చెలికిన్.

క. ధరమే దనుగవ ధారా, ధరమే నెఱిగొప్పు నవసుధాలహరీ బం
ధురమే వాతెఱ సిం, ధురమే యానంబు సొబగుతోయజముఖికిన్.

సీ. రజనీచరునకును ద్విజరాజత మధుపరులకు నతనుసుధర్మగుణత
చిరతరామోదలక్ష్మి పరిమానసంతతి కరులకుభువనహితానువృత్తి
జలజాతములకు శాశ్వతహంససంగతి చంచలాళికి ఘనాశ్రయవిభూతి
పల్లవతతికి భవ్యతరులతోఁ బొందు కుముదంబులకు రాజసుముఖతాప్తి
గొమ్మ మోముతీవి కొమ్ముడిజిగిగోళ్ల, సొగసు జన్నుదోయి సొబగు బదవి
కాస మంగదీప్తి గరతలరుచి నేత్ర, కాంతిగరిమ బూనుకతనఁ గలిగె.

క. కమలారిబింబసంపద, రమణీమణి వదనసుందరత్వముఁ దెగడున్
గమలారిబింబసంపద, రమణీ నయన స్తనాధరంబులు దెగడున్.

మ. మనుపద్మాస్త్రతఁ గాంచు నెమ్మొగము సొంపుం జూడలేక చ్యుత
త్వనిరూఢి న్వెలసిల్లఁగాఁ బ్రసవసద్వంద్వంబు చక్రిత్వమొం
దెను కోడ్రో మెఱుఁగారు నైశ్రోని మధుద్విడ్భావనోష్ఠంబు గాం
చెను దారాసితకేశపాళి సుమనస్స్వర్గత్వ మబ్జాక్షికిన్.

ఉ. కొంచెమదెట్టులోర్చునొకొ గొప్పచనుంగవ వ్రేఁగుఁ గాను దీ
నంచుఁ జేరనీవు నడకల్ చలన్ప్రస్థితి బెడంగు మీఁదన
మిన్నందు గలంచు దుమ్మెదల మేచకరోచులఁ గప్పుకొప్పు గ్రొ
మ్మిన్నంచు నతిక్రమించు జిగిమించు తనూలతసంచుబోటికిన్.

సీ. బహుళార్తిఁ గృశియించుఁ దుహినాంశుబింబంబు పంకాప్తి దనరారుఁ బద్మపాళి
నిలఘనాఘనసంజ్ఞ నెలయు వారిధరంబు గవఁ బాసి క్రాలఁగుఁ జక్రవలరోయి
విషసహోవిర్భూతి విలసిల్లు నమృతంబు వడిసుళ్ళఁ బడి కూఁతలిడు దరంబు
దుకలనీరసములై పొదలు పల్లవజాతి మెలసి తోడన డాఁగు మిందుదీవ
నెట్లు సరిఁ జెప్పవచ్చు మృగేక్షణాస్య దృక్కుచపయోధరాధరగ్రీవికాంఘ్రి
తనులతాకాంతి వైభవోదారతలకు, శతధృతికి నాఘనాధరపతికి నైన.

చ. చెలి శృంగారరసస్రవంతి యనఁగాఁ జెన్నొందు నాకానిచో
దళుకు న్వేనలిసొంపుఁ జూపులు గుచద్వంద్వంబు నూగారు స
ల్లలితాంఘ్రుల్ నతనాభి ముత్తరులు నేలా తెల్పఁ బల్మారు నై
వల వాశ్చర్యతరంగ భృంగ జలజా వర్తోర్మికా స్ఫూర్తులన్.

మ. క్షితిపైకాళిమగోన ముజ్జ్వలతయున్ శ్రీసొంపువేణీకటి
స్థితులాంత న్ఘనకాద్రిధర్మగరిమన్ జూపట్ట బద్మాసన
స్థితి జెల్వొందు హరిత్వమూనఁ గుచలక్ష్మి చంచలాలోకనా
న్వితమధ్యంబులు బోటిమే నమరె మూర్తిత్రయ్యనూనాకృతిన్.

ఉ. అంగనకొప్పు కందమున కందు మొసంగు మెఱుంగురంగులన్
జంగునబోకలించు మెయిసంచు కటీతటిలీల నేఁ డనే
లంగల రూఢసౌరనటులన్ తరమున్ దరవాగళంబు జూ
పంగ జవాలు వాలుగల నారడిఁ బెట్టు నయారె సారెకున్.

సీ. తరళాక్షివదనంబు సరసిజంబనరాదె తేఁటిబలుకొప్పులు మరందలీలఁ దేల్పఁ
గుసుమకోమలి బొమల్ గొసరివిండ్లనరాదె జూపులు బాణవిస్ఫూర్తిఁ జూపఁ

బూఁబోఁడిపాకిఱలి పుష్పఱరంబనరాదె వళులు దరంగల చెలువు నింప
వనితచాపులు కల్ప వల్లికలనరాదె కరములు కిసలయ స్ఫురణ నెరప
నతివ నెత్తిగొప్పగారొ్మ్రగులనరాదె, యొడలిజిగి సంచుకొ్రిమ్మ్రించుటౌర పుఁబూనఁ
జెలువ చెలువంబుఁబొగడ నీక్షింప శేషు, నకునగారికి గాక యేరికిఁ దరంబె.

సీ. మొగు లాకసంబుఁ సంపఁగిమొగ్గ దలిరులు గచమధ్య నాసికాకరతలములు
మాలు జాబిల్లి మేల్పసేఁడి వెన్నెల నయనానవాంగ మందస్మితములు
గెంప నంటులు రాజనంపుపాట్టలు జింద మధరోరు జంఘా గశాంగకములు
బుడమి తేనియపొన్న పూబంగరంబులు శ్రోణివాజ్ఞాభి వక్షోరుహములు
మొల్లలర నెలవింత్లు దొమ్మ్రదులుగొన్ని, నలు మెఱుఁగుటద్దములు దరంగలుర దాళి
కభ్రుకుటికర్ణకరరుహ గండభాగ, వళులు వాకు్రివ్వ భవ్య లావణ్యవతికి.

ఉ. శంపలసానబట్టి కరచాతురిఁ దద్రిజమూని యందునై
లింపవిలాసినీ తనువిభీద్ధకశాతతి మేళవించి చ
ర్చింప సుధాకరామృతము జిలి్ఱ యజుండు రచింపఁబోలు నీ
చంపకగంధిఁ గానియెడఁ జానలకిట్టివిలాసముబ్బునే.

ఉ. ఆశుభవాణి కాసతికి నాగుణలక్ష్మికి భర్త్రగాఁబ్రజా
ధీశుఁడు రాజమౌళి యసకృత్ప్రబలారి దరాంకమూర్తి నా
యాశల గిరి్రి జైన్నలరినట్టి పయోధపరీత విశ్వధా
త్రీశుఁడు జాలుగాని గణియింప నృపాలక మాత్రుఁడోపునే.

గీ. రాజరాజ కుమార రాజరాజ రాజ, దుష్కరసురూప దృఢమతి చిరయశోభి
రామునకు నీదు పట్టి కారాజవదన, రమణఁగూర్చుట శుభమగు రాజరాజ.

మ. సుమనోధర్మ్ర ధురీణతామహిమ జక్షూరమ్యసౌభాగ్య ల
క్ష్మీ మహిమ్నన్నతిగాంచుఁ నీతనయ రాజీవాస్త్రి రాజపు్రి
ప్రమదాసన్నిభ శోభనాంగి సుగుణపాలింపబసా పూర్ణచం
ద్రిముఖం గూర్చుట కాంచనంబునకు సౌరభ్యంబు చేకూర్పుటల్.

క. ప్రమద మొసఁగ నే తత్కార్యమవశ్యము జేయువది ధరాధిప సందే
హము వలదించుక యుఁబ్రియ, త్న్నమునం దొడగుఁదనంత దైవంబునుచున్.

ఉ. అంబురుహాసన ప్రభవుఁడాతని కిక్కరణిన్ హిలోపదే
శంబొనరించి పీడో్కని భుజాపరిణీతవిపంచికానసా

దంబు రమాధిపస్తుతి సుధారసముల్ గురియంగ నాక లో
కంబున కేగెనంత మహికాంతుఁడు సంభ్రమితాంతరంగుఁడై.

ఉ. భూరివినీలశైలమునఁ బోల్పఁగఁ గాములఁ జేఁడు బోలె నా
సారసరోజరాగమణి సంయుతమౌళికిరీటహారకే
యూరపదాంగదద్యుతి సముజ్జ్వలుఁడై కరి నెక్కి సారెకున్
నూరెలవందిమాగధులు సూక్తులఁ జేయఁగ నవ్వచ్చె వీటికిన్.

ఉ. వచ్చి పురంబుఁ జొచ్చి మదవారణరాజము డిగ్గి సచ్ఛుభా
రచ్చవసించి బంధుబుధరాజిఁ గనుంగొని కౌరవేశ్వరుం
డొచ్చను లేనికూర్మిఁ దనయొద్దకు డాసి విధాతృసూతి వా
కుచ్చినచందమెల్ల గురులకున్ వినిపించి మతేమి నాప్తకున్.

క. గురుభీష్ములరాయిమనో, గురుభీష్ములు గురునృపాలకునకనిరి మరం
దరసోపమసరసోక్తుల, బాగ సోదరులెల్ల వినఁగఁ దొడరెను వేడ్కన్.

క. అవనీధవ యాదవ నీ, పవనీనవనీరధరుని పాలికి సుగుణా
గ్రజ నీతి కుశల భావ్యుల, నవరే దేవులను బనుపనగు పతినకుఁగన్.

చ. అనఘజనభర్త సాంఘుజనతాభినుతాతతకీర్తిధురీణులన్
ఘనవసుధాసుధాశనశిఖామణులన్ననిపెం గుతూహలం
బున హరినీలరత్నమయ భూషణపేటికి సానుమత్ప్రిభే
దనపురరాజవైభవ లతావనవాటికిఁ గల్మి వీటికిన్.

గీ. పనుపమానవేంద్రుఁ డనుపమానవచోవి, శేష శేషసూనులు కీర్తిలింప
మణులుసత్వరముగఁ మహీధరఘనదరీ, వరఘూర్ణపదమునఁ జనుచుఁ జనుచు.

సీ. గాంగేయగిరితుంగశృంగసంపదఁ దెల్పు ఫణివరాజమణివిభా గూఢిమెఱసి
సురపురిఁ దలపించు సుమనఃపరంపరాభినవరంభోద్యాన ఘనతఁ గాంచి
కైలాస శిఖరివైఖరిఁ జాటు ద్విజరాజ చూడాకలాప భాసురతమించి
పాథోధిరాజ సౌభాగ్యంబునూరించు కమలోదయవిలాసగరిమ నెనసి
లసదనుపమాన మానసలక్ష్మిఁ బాపు, రాజహంసవిహారగౌరవముఁ నొంది
యారపస్నగతల్పపురాగ్రగణ్య, మనుచు, బొగడుచుం గౌతుక మంకురింప,

ఉ. అన్నగరంబు భూతిఁ బవిభృన్నగరీకులనఁ జెలంగు న
ప్పన్నగవైరివాహపరిపాలితమైన పురంబులోని కు

ద్యన్నగరాజధీరమతు లవ్వసుధామరు లేగి యొక్కచో
నున్న గదాధరాగ్రజు సమున్నత సౌధముఁ గాంచి వేడుకన్.

క. తాలాంకుని నీలాశ్మచ్ఛవి, భాలాలితమైన మనికిపట్టికి కాదే
యేలా బాలారుణరుచి, జాలాంచద్ద్వారపాలజన మిటునుండన్.

క. అనియూహించి శరద్ఘన, ఘనతాభినుతాంచితాపఘను హలధరుఁ గాం
చి నితాంతార్చాకలనా, జనితాంతః కరణకుతుక సంరంభమునన్.

ఉ. ధీలలితకాలవాల బలదేవ కురుక్షితిపాలనాళి నీ
పాలికి నేను చాలశశిఫాలఁ గుమారిక నేడఁ బంపె మ
మ్మాత్మలసమానసూనవిశిఖానుపమాకృతి కాత్మసూతికిన్
హాళి దలిర్పఁగాఁ బరిణయంబొనరింపఁ దలంపు పెంపునన్.

గీ. అప్పుడమివేల్పులిటులాడ నప్పు డమిత, సమ్మదము గ్రమ్మఁ దనరె నెమ్మనమ్మనమ్మ
రాసురార్యగ్రజుండు ధరాసురాగ్రి, కన్యలకుఁ బల్కె వచననైపుణ్యమలర.

క. ధరణీజనజాతసమా, దరణీయైశ్వర్యధుర్యతా మహనీయుం
డురణావిరోధి జయశ్రీ, వరణసముత్సాహుఁడు గౌరవప్రభుఁ డరయన్.

మ. ధరణీభృన్మకుటాగ్రరత్న కిరణోదంచత్తులాకోటి సు
స్థిరదోర్ధూర్దళిత ప్రతాపవిజయ శ్రీమేటి విద్విణ్మహీ
వరభూభృచ్ఛతకోటి యాన్నృపతికెవ్వాఁ డుర్విపై సాటి భూ
వరకోటిం గొమిరం దదాత్మజునకీ వచ్చు న్మతి నెమ్మిచ్చితిన్.

క. అసమానరూపయౌవన, లసమాన గుమారి మత్కులమణి సుగుణమా
నసమాననీయమహిమం దసమాన గురుక్షితీంద్రు తనయునకెత్తున్.

ఉ. రాజకులాగ్రగణ్యుఁ డట రాజదశేషధరిత్రికెల్ల రా
రాజఁట తత్కుమారునకు రామ నొసంగుట కంటె మాకును
తేజితశోభనంబుగలదే యని వస్త్రవిభూషణాదులం
బూజఘటించి యాద్విజులఁ బుచ్చెఁ గురుక్షితిపాలు ప్రోలికిన్.

క. అనుప మహీసురపుంగవు, లనుపమకౌతుకతరంగితాత్మకులై దం
తినగరికరిగి జవోద్వృత్తి నగరిపువిభూతి గురుపతిం గనియంతన్.

క. రాజకులాంబుధిరాజ!ధ, రాజనపరిపాల వినయరాజన్మతి యా
రాజవదన నిచ్చెదనని, పూజలఁ దనియించి బలుఁడు పుత్తెంచె మమున్.

క. అని హేలాప్రియశుభదవ, చనలీలాగరిమ దెలుప శతుప్రవనహతా
శనకీలాగ్రిహా కౌరవ, జనపాలాగ్రణి కగంబు సంతస మొందెన్.

మ. తనుజాలిన్ జనతాభినంద్య సుభగత్వ శ్రీసమన్విత నూ
తనగర్భన్ హలి రాజరాజజున కుద్వాహంబు జేయన్ దలం
చిన చందంబు సుభద్ర గాంచి మనశ్శాంతానురక్తవ్యథా
వనతాస్యాంబుజయై మురాసురమదధ్వంసిన్ వెసన్ డాసినన్,

ఉ. కాదన పుష్పబాణుని కనకాంశుకదీప్తలసచ్ఛతుర్భుజాం
భోదరి సోదరీ గని సమాదరణీయ మ్మనూక్తిం బలుక్రీ శా
త్రోదరి తావకానన పయోజ మయో జిగిదూలి యుంటగ
న్సోదరి లేనివంత చెనగొన్నది నీమది నిక్కమాగయన్.

చ. అన ముసు సీరపాణితనయన్ సనయన్ శుభలక్షణోదయన్
మనసిజరూపమాన్యు నభిమన్యు సమిజ్జయశోభిమన్యు గూ
ర్తునని వచించె నిప్పుడు కురుక్షితిభృద్వగనూతి కీదలం
చెనట మనంబులో వసట జెందదొకో వసుదేవనందనా.

చ. అనన బోడి నూరడిలవాడి జనార్దనుడా ప్రలంబమ
ర్దనుకడకేగి నాకవనితా జనతాభినుతాభిరూప్యశా
లిని తనయన్ నయప్రణయలీలల ము న్నభిమన్యుకేల గూ
ర్తునని వచించి యిప్పుడు కురుప్రభు సూనకీదలంచితే.

క. భువనాభినుతచరిత యా, దవనాయక నీతలంపు దా నెఱిగి గుణా
ర్ణవ నాదగు సోదరి హా, న్నవనాళికమున జంతినాటి కలంగున్.

గీ. మునుసుధీజనంబు లనుసుముఖత నెన్న, బలుకునూక్తి నిలిపి ప్రబలశక్తి
మనసు భద్రిసుతునకును సుతనొసగిన, మనసు భద్రమగును మా! హలాంక.

చ. అన హలపాణి పల్కె చతురబ్ధిపరీత మహీతలంబు గి య్యె
వ్వని భుజపీఠినిచ్చలు ప్రవర్తిలు నాతడు మేటి తత్తనూ
జానకుం గుమారి నిచ్చుటయె శోభన మంగన గన్నవారికిన్
మనసహజాత పట్టి యభిమన్యుడు దాద్రుశుడే గణింపగన్

చ. అనవిని శౌరి నూరిజనతావనతా ఘనతాభిరాముడం
త నరుగు తెంచి లోకవిదితా ముదితా సుదితాత్మ్ర బూనితో

చినగతి విన్నవించితిని చిత్తము నొత్తదనంబు బొంద ద
య్యనఘునకిక నీదు తలపౌ హాలపాణి ఘటింపఁ డౌరయున్.

క. అనుజాత వినుము యుష్మ, త్తనుజాతమణిన్ వరింపఁదగినవయశ్రీ
మనుజాతరూపగాత్రులు, మనుజాధిపసుతలు గలరు మహిలోఁ బెక్కుల్.

ఉ. మన్ననమాని రూపమహిమన్ ననవిల్తుని గేరునేకుమా
రున్నగవైరిపౌత్రుని మరున్నగధీరుఁ బరాభవించెఁగా
యన్నయమాద్వహుండు దనయున్ నయశాలినొసంగ డంచుజిం
తన్నలిసేయకంగన యెడ న్నలినాదెస చైదిజూడుమా.

క. అనిదనుజాహితుఁ డనుజా, తనిజాభ్యంతరమణి సదనమున కనుపం
జని తామరసాక్షిమనో, జనితాకులతాతిపరవశత నటఁబొదలన్

సీ. ఎదలసీఘుమదంబు బొదలఁ గమ్మనిపూఁవుఁబొదలఁ దిమ్మురు తేటిబొదల కదరి
మొలకమామిడిఫలమ్ములకు మూఁగు శుకాళికలకలధ్వనికిఁ బెనఁగులకఁబూని
దళముకొన్న మహీజదళములం బెసు పికదళముమోత్రితలకు నొందలముఁ దాల్చి
యతులపంకజనాళిగతులమించు మరాళితతుల క్రీంకృతుల కుఁదద్దనదలి
యసమశరవీర ఘోరసాయకనికాయ, వేదనాస్పదహృదయుఁడై విజయతనయు
డనుపమారామసీమా విహారమెడలి, కనకమణిమయ మందిరంబునకువచ్చి.

సీ. కీలుకాఁడెడసేయఁ గెరలిన త్రనలీల బ్రతిసీరనంటిన ప్రతిమయనఁగ
నెరయుబర్వములసంధితమంబు గప్పిన కమనీయతరరంజకిళయనంగ
దరలనిఘోరసంతమసాను గతతాపమున గాసిబడిన పద్మినియనంగ
ఘనతరమఘసమాగమ దర్శనవివర్ణతావాప్తిగనుజాజితేవయనఁగ
దెలివుగోల్పడినిజమనోజలరుహాంత, రావృతనితాంత నిబిడచింతామయార్తి
నొగిలి చేష్టారహితయై వినూత్నరత్న, ధర్మమయపీఠి నున్నసుభద్రఁ గాంచి.

మ. తిలకింపన్సుమనోమనోహరకళాధిష్ఠానమై తారకా
లలితశ్రీనిధియై సదాకువలయోల్లాసంబుఁ గావించు నీ
విలసద్వక్త్రసుధాంశుమండల మనావిర్భూతశోభాసము
జ్జ్వలమై యున్నది యేమిహేతువిది యాశ్చర్యంబు డెందానకున్.

చ. ఉదితనయుండు ధర్మతనయుండు మహాబలజుండు విక్రమో
ద్యదురుభుజుండు సంయదభియాతి కులానిలచక్రి శక్రుదు

ర్త్రద రిపురాజ్యముల్ యము లరణ్యమహి న్సుఖులమ్మ నీదు నె
మ్మది కిటువంటివంత పొడమంగల మెయ్యది యమ్మ నావుతున్.

ఉ. మంథరకేసర! ఘోరరణమధ్య పరిక్షుభితార్య నీక? నీ
కుందరశాయతాక్షి నవకుందరద స్మరదబ్జసన్నిభా
స్యందనపట్టి నిత్తునని సత్ప్రభుతా సుగుణాంబుధుల్ ఖగ
స్యందనయుక్ఖ్యులెల్ల విననాడె హలాంకుడు శైశవంబునన్.

చ. అతనిశుభప్రసంగమనఘా! మునుగొంగుపసిండివోలె నం
దతెనయు నాన మానసమునం గడునమ్మినదాన నే ననా
రతమిపుడాత్మజం గురువగప్రభునూతికి నీదలంచి కో
న్న తలపునేనెత్తింగి మదినాటిన వంతం గృశింతునావుడున్.

గీ. పాండురాజసుతులు పాండురాజసుతుల్, కీర్తిఘనులు గాన నార్తి బొదల
జాలక జూచె .సునల హలపాణి దినికి, మదినివగవవలదు మానుమనిన.

చ. మనసిజరూపకాంతి మహిమ న్త్రిహి మన్నసమస్తబంధుస
జ్జనమతిగన్న కూర్మియనుజా తనుజాగ్రణి కీక యున్న య
న్యుని సుతగూర్చజూచిన సహోదరి లోదరి లేని వంత నూ
లొన్రను టెదియబ్రిమే జగములోగల కట్టడినా నతండనెన్.

చ. సిరికపడ్రై లతాంగి తనచెన్నుదొలంగి హృదంతరవ్యథా
భరవివశాంగియై రవిగభస్తి గుముద్వతిబోలె బుట్టినిల్
జొరదనదాన్రవేళ విధిచోదితయై చొరబారెనేని నె
వ్వరు బ్రియమాచరింపరులవంబిది లోకముపాడిచూడుమా.

క. హలపాణికిదలపా కురు, కులపాలునిపట్టిపై దగులొనగ నయో
కులపాలిక వీవిందుల, నిలపాటిగ జాతురే యనింద్యచరిత్రా.

క. జననావాస సుఖశ్రీ, మనసాస న్బొరయ కింక మది పాండుసుతా
ననవాలిక విలోకన, మనసాసక్తినమెలంగుమా సుకృతనిధీ.

మ. ద్రుపదాధీశ తనూజభూజన నుతారూఢకుమార స్తి భ
ర్తృపదార్చాకలనాభిజాత చిరకీర్తింగాంచ నెంతేయర
వ్యాపరాపత్తి సహించి తాదృశ యశఃఖ్యాతి న్ప్రకాశింపరా
దె పదార్థప్న్లపసిండి వజ్రమణిలో దీపించినట్టీవిలన్.

క. అనికరిగమనసుభద్ర వ, చనచతురిమగరిమ దేల్చెశరగహేతిశరా
సనకవచ ధురీణుండై, కనకవసను నగరివెడలఁగాఁ దలఁచె మదిన్.

ఉ. రమ్మని తల్లి కోమల కరమ్మని వార్యగతిం దెమల్చి ఘో
రమ్మగు చిమ్మచీకటి దరమ్మగు మాత్రము లేక ధైర్యసా
రమ్మలర న్భయంకరశరమ్ము రిపోసి కిరీటిపట్టి దూ
రమ్మతి భీమసత్వనికరమ్మగు కాననునేగె యుద్ధతిన్.

వ. చనిచని ముందట.

సీ. సదమలాంభఃపూర సంస్ఫాలనోన్మత్త కరటిఘీంకరణ విస్ఫురితఝషము
పరిపక్వకీచక తరుగళన్ముక్త ముక్తారాశిధవళిత క్ష్మాతలంబు
దశదిక్స్ఫురత్ఫణాఫణఫణాంతరగభవ్య రత్నకాంతిచ్ఛటా భ్రాజితంబు
దవహుతాశనశిఖాదహ్యమానాశేష చందనాగరుధూపసంకులంబు
భూరికుధరాగ్రనివసన్మయూరనికర, కృతరవాపాంగ సంగతోద్గీతశబర
నీలకబరీసుగీతికానిరుపమాన, మతిభయానక మొకయరణ్యంబుఁ గనియె.

ఉ. గనుగొని భూనభోంతరగము న్గ్రమ్మినసంతమసంబులో వినూ
తనజజనీ తనుద్యుతి వితానని దర్శితకాననాధ్యమై
ఘనతరశైలకూటకటకప్రకటాటవి జంతుమండలీ
నినద విజృంభణంబునకు నెమ్మది భీతిల కాతఁడేగుచున్.

మ. హరిపోతుండొక మఱ్ఱిఁ గన్గొనియె నుద్యన్మ్యుతఫేతాళకా
తరథచ్ఛేదిత దేహకుక్షిగణితాంత్రశ్రేణిగా స్రగ్ఝరీ
పరివిలిప్తచ్ఛదగుచ్ఛబంధుర మదభ్రప్రాంశుశాఖాచయాం
తరనీడస్థదివాంధగృధ్రముఖ నానాపక్షి సంరావమున్.

గీ. కనియె బటవసుంధరాజాని కరము వెఱఁగు, గొని వటవసుంధరాజంబు గొంతఁబోగడి
తెత్తఱిల్లుటచ్చాయనాయమదననుమేలు, జిలుగుమువ్వల్వ పఱచి వసింపఁ జేసె.

క. హాలికొదవునుపేక్షాహాల, హాలిక వసింపఁగఁ యొద్దకశౌరా
డలికకుఁ బాడునృపతికో, డలికకటా! యీనిశిన్ వటద్రుమమునెడన్.

క. జగదారాధితు హలధరు. దగ దారడిఁజెట్ల విధికృతంబు నిలంధ్యం
బుగ దా దీనికిమఱినె, వ్వగఁ దాల్పఁగ జనదు ప్రీతియావశ్యము వలయున్.

గీ. అనిసుభద్రపట్టి యని సుభద్రమగుభుజాశుగాసమార్గనాశుగాప్త
తులితవిశిఖమూర్తి బలితంపు ధృతిపెంపు పొదలవటము పొదలఁగడలకున్న

క. తరసానవకులపతికా పరసాదిభుజాగ్రదండ చండబలుఁడు సం
గరసాహసుఁడు ఘటోత్కచు డురసాధరతుల్యదేహుఁడు వసించునటన్.

ఉ. ఆనిశానిశాటుఁడు హితావళితో లలితోరువిక్రమ
శ్రీనరయన్ నలుంగడఁ జెరింపుచుఁ గాననవాటి తేటివి
లాస్యనిసుభద్రపట్టిఁ బొడగాంచి వటక్షితిజాంతికంబునం
దీనదిరేయి నెవ్వఁడొకో హీనరుండిటనున్న వాఁడొగిన్.

క. సవనాశనాళికిమది యవవావనిచాయడాయ నలవియెపీనిన్
భువనాప్త జుఁడుమహానస భవనాగత శశముగాఁ గృపన్ నాకొసఁగెన్.

గీ. పృథులదంష్ట్రాభినిహతి మేనెల్లవ్రచ్చి నల్లఁదావెద బలలఖండములు గడుపు
నిండమెసవి చిత్రగతులఁ దాండవంబు సల్పెదనటంచు ననివార్యశౌర్యగరిమ.

మ. అసకృద్గేహమలీమసద్యుతులతో నంభోదగర్జాసము
ల్లసదాభీలరవంబుతో శితకరాళస్ఫారదంష్ట్రాస్ఫులిం
గసమాకీర్ణభయంకరాననముతో గ్రవ్యాదనుండేగుదెం
చి సుభద్రాసుతుఁజూచి పల్కె వికటాక్షీణాసలాపంబులన్.

క. ఓరీయెవ్వరు జేరగ లేరీవనవాటి ద్రాసలేశముగొనకీ
వీరీతిరే చెరించెదు పూరీకృతధీరతాసమముజ్జ్వలమతివై.

క. అనివేలుపువారమనుమని గనుమని వెన్నురము ముష్టిఘాతమున వగ
ల్చిన వడి నపుమకరచి య య్యానఘాత్ముం డెరచిదిండి నరచేనడచెన్.

క. అరచేఁజరచిన గమని వ్వరచే నుసురనుచు నుద్ధవిడి బలుమొనలం
గరచినర క్కసుపైక స్నరచే నరుపట్టి పలికె నెగసిన కినుకన్.

క పరిణాహశక్తినిఁకమల్ల౯ణాతిపాధినడచి లావనిచెద ని
న్నరుణాత్మజచరణార్చా, కరణాదరశైక హృదయ కరంజాతునిగాన్.

వ. అనిమతీయు నవ్విధంబున నొండొరు లుద్దండ కోదండ దోర్దండ పాండిత్యంబులు మెఱయ సమీప తరుషండ శిలామండలంబు లన్యోన్యపదఘట్టనంబులఁ జూర్ణంబులుగా శరభము శరభము పుండరీకము పుండరీకము కరి కరి హరి హరి దొడరు తెఱంగున నుత్తమాంగంబున నుత్తమాంగంబును భుజంబున భుజంబును దగుల్చుచు బాహుదండంబులఁ బీడింపుచుఁ గూర్పరముష్టుల గ్రుమ్ముచు జానువులఁ బొడుచుచు నఖంబులంజీలుచుచు బదంబులఁ బదంబులు బెనచి ధరణిఁ గొడ్డిగిలం ద్రోయుచు గడువడిఁ బిడికిళ్ళనడఁచుచు బెడిదంపు టడవుల వెడలు రక్తంబులం దోగి పుష్పితప

పేలాశగుర్మంబులం బురణింపుచుఁ బెట్టలర్లు లుట్టిపడఁ బరస్పరజయేచ్ఛల ధరిం
నంబు సేయుచుండ నాసమయంబున.

మ. నిదురం గూడిన నీడఁజాలక శకుంతిసంతతుల్ బెగ్గిలెం
జెదరెన్ భూధరణాహివిస్ఫుటఫణీ శ్రేణీమణుల్ గోత్రముల్
గదలెన్ రాల్పడితుయ్యె వన్యమృగసంఘాతంబు త్రాసాకుల
త్వదశన్ నల్గడఁబాఱెఁ దత్పటుపదద్వంద్వాభి ఘాతోద్ధతిన్.

క. నిదురన్ గాంగితనతనయు, నిదురంబున నారసిబల్మి నెరయఁగ జలమా
ని దురమొనర్చువిధాటుగ, నిదురంతంబైనచింత నెలకొనియెఁ దెన్.

క. అరిదరకరుసోకరి యు, య్యారిఖరకరద్యుపరితాప మడఁచికరంబా
దరమూని మహాత్ముఁడు భూ, వరమాన్యుని గాచునట్టివాఁడౌ దవడౌనో.

చ. నలనలకూబరాకృతి రణక్షితివైరి విభీతకృన్మహా
బలబలశాలి నీశామదుఁబట్టినిగూర్చుఁ పేక్షఁజేయఁగా
నలహాలపాణి కానలమహాపదనోర్చివసింప దైవమీ
హాలహాలఘోరమూర్తి రుధిరాశనువాతికిఁ దోచెనక్కటా.

ఉ. బాలుఁడితండు యుద్ధపరిపాటి నెఱుంగఁడొకింత వీనిఁ
జేవ్వలబలోద్ధతి నదనుజవీరుఁడు మార్కొని యానిశీధిని
వేళ దురంబొనర్చెడు పవిప్రతిమానకఠోరమూర్తియై
వేఁయుపులార! భక్తిమెయిం వేఁడెదఁ బ్రోవఁదగుం గుమారకున్.

ఆ. అసురవారిసుతుని యసురకులాగ్రమొనర్పుఁ, డనుచు వేఁడుచుండె నచలభక్తి
నపుడు పార్థనారి ప్రార్థనాభాషల, వేఁయుపులను భక్తలోలుపులను.

మ. అభిమన్యుండు నిశాచరప్రవరుఁ డట్లన్యోన్యదోర్దండపరిభూ
తభ్రశప్రౌఢబలపరికల్పిత సముద్యన్మల్లయుద్ధక్రియా
రభసోదగ్రతఁ జేర్చి యంతటమహాగ్రక్రోధుఁడై చాపరో
పభృతినాస్త్రంబు నిరోంచి దారుల్ వాలతవహాప్రద్యోతమానాకృతిన్.

ఆ. అనమద్ధరిత్రలై నిశాటార్జునడాలు, ఘోరశక్తి నాకసించినారుల నప
మానికానన కేళివిహారకలనఁ, దవలివర్తిల్లిరప్పుడు పల్లవులు బోలె.

క. వినుమా నను మార్కొని గె, ల్వను మాధిపనాకలోకవరుల కలదిగా
వనమూన మొందిగ చనుమా, దునుమాడెద నిల్పిలేని దోర్బలలీలన్.

చ. అనునభిమన్యుపల్కులకు నర్జునుఁ డాగ్రహించి పల్కెఁ జేమున
ల్గిన మతిలో నిలింపు లదలింపులఁ బోయెదగుర్వినల్ప శ
క్తి నెరయు మానవాధములఁ గెల్చుట నాకది యెంత తాల్మి నీ
వని మొనఁ జూరి పోక నిలుమా బలుమానిసి నౌటఁ జూచెదన్.

క. ప్రత్యర్థిదాన నిరతం, బత్యంతము వాదు ధర్మమున నగజుఁ డనం
బ్రత్యర్థిదాననిరతం, బత్యంతము నాదుధర్మ మభినుతిఁ జేయున్.

గీ. అనుచు రక్కసుపైనొక్క సునిశితాంబ, కంబు బఱపిన నదియలికంబు నాటఁ
గాలినెత్తుర సితనగాగ్రమునసుండి, ధరకుఁ గారఁగ నసుర శోణాంబుపూర మనఁగ.

గీ. అంతకంతకుఁ గోపాతురాత్ముఁ డగుచుఁ, దనుజుఁ డనజాని నొకపాటి మనుజుఁగాఁ ద
లంచి నిగుడించె నిశితభల్లములవాని, నలుకివరకిశోర ముగమున నాటికొనఁగ.

క. నారసము లేయ వాలుగు, దోరసముపరాక్రమంబుతో వెసవానిన్
నీరసములుగాఁ జేయు న, పారసమర్థత నిశాటపతి బిట్టల్కన్

క. నరనందన పర్జన్యా, దురుతరగుణటంక్రియా మహోగ్రాశనియై
వరధనురబ్దమున నిరం, తరముగ శరవృష్టి గురిసె దనుజవనముపై.

గీ. కాండవృష్టి గురియఁ బాండుపౌత్రుఁ డఖండ, కాండజాసనాండ కర్పరంబుఁ
బగులమిగులనార్చి జగదేకశూరుఁ డ, ద్దనుజకులవరుం డదానిన డఁచె.

క. తరమా ధరమానవులకుఁ, గరమాజి మొనగ్ర భీతికరమా దృష్టి
మర్గమానుపాశనునితో, దరమానక యోరిమూర్ఛ తెరమానసుఁడౌ.

గీ. అనిన విని పార్థుపట్టి యిట్లనియె దాన, వాధమ ధరాధరంబు చెంత యశనియోర్త
పురుషవరశూరతయకాని పాడవు లావు, నెన్ని కకురారు పరికింప నిదియజము.

క. మాటల వెఱచునొకొ త్రియా, మాట లసదసముపరాక్రమాహితకుల హ
త్పాటన దక్షభుజాగ్రళి, పాటవుఁ డిసుమంత రిత్త వదరకుమింకన్.

క. అని ఫణితల్పావరజా జని, కినుకన్ వేగంబ పుజటులానల్ప
శనికల్పంబక నికరం, బనుపమ భయకరముఁ ద్రుంచె నసురకడంకన్.

క. అనలసమానస నిశ్శ్రలు, లనలసమానప్రభానమగు లురుతరశో
ధనులసమానులజను లె, వ్వనలసమారూఢ బలు లనర్గళశక్తిన్.

గీ. సంగరక శాభిరతి నిర్లిసంగ సంగ, రహితుఁ డతిశాంతుఁ డురుయశ విహిత దశది
శాంతుఁ డఖిలార్థవేత్త మహానుభావు, డాదరాయత్త చిత్తుఁడై యతిముదమున.

క. వ్యాసముని కాయకాంతి వి, లాసము నిఖిలాశల న్వెలయ వచ్చెసమి
ద్భాసురశక్తిమరుజ్జం, భాసుగభిత్త్వత్రి మానసామోదముగాన్.

గీ. నిలిచెతన్మృత్యుమునకుక్రాంచలికిమీరు, భీమవిజయాత్మభవులు సంగ్రామకేళి
జయముపడయుదురోగా భీమవిజయమహిమ, కక్కువైరవారాగలట్ల మెరసిగకుఁదొలఁగి

క. అనికృష్ణద్వైపాయను, డనిలజనరసుతుల భీషణాయోధనసం
జనితాగ్రిహాపశమవం, బొనరిచి తనపేరుఁజెప్పియొగిచనియెనటన్,

శా. ఆకర్ణించి పరాశరాత్మజమనోజ్ఞాలాపముల్ సంగరో
త్సేకోదేగ్రికవుమాని కార్ముకము ధాత్రిన్వైచి బాష్పదక
వ్యాక్తైకుఁడై ఘటోత్కచుఁడు గాయంబొద్ధజాండఁఘ్రినా
ళీకద్వంద్వముతుండుగా నిజభుజాశేషాద్యుతిఁజేల్చుచున్

క. కటకటబడి యాతఁడును ను, త్కటకటకతటాతభీతిదగబగుగబిమి
యాటవివటవిటపినడచీ, కటిసెవెక్కటిజలింపఁగామదిలోనన్.

క. అనుజయొకహీనమనుజుఁడ, వనుజడిమన్ గడగివాడ నాహవమునకున్.
నిను జగదభినుత చరితుని, మనుజనకులాభిధానములు వేడకాగిన్.

క. కరుణానూన్యత శుచితా, భరణాదరహీనమతులు పాపవిధానా
చరణాను రక్తులుగుఫీ, వగణాంతఃకరణ దితిజవరులుధరిత్రిన్.

క. అనితాల్మ్రిగినురబలుమను, దనుదానవుజాండు నూపిత నాన్వయుఁడై
యనఘమతి మదపరాధము, మనమున సైరింపుమనుచు మఱియిట్లనియెన్.

చ. అసమ్యశచాపరోపభృతియై యతివైపినజంతుమండలీ
విస్మృమరయుమృత్రవా గహనవీథివిరోధి వరూథినీతమో
విసరదినేంద్రిసాంద్రి భుజవిక్రిమలీలఁజరింప నింతసా
హసమునకేమిహేతువొ ప్రియంబగు నాకెఱింగింపునాపుకున్.

క. అని దనిమిరిపులఁబొంచుఁడా, లనితరభుజశౌర్య సంపదధికతరయశో
ధనగరిమనయుందర్పి, స్థగరిమనఁ గురునృపాల తనయులనయుత్రై.

క. మాయామ్యాతబలమున న, మాయామ్యాతోరు విక్రమయశోధనులన్
మాయాన్వితముగ వనవా, సాయాసంబొంద బనిచిరఖిలముగొనుచున్.

మహాస్రగ్ధర పనుపన్ క్రోధోద్ధురుదీర్ఘపక్రీకటాతర బలప్రాపితా శేషదాత్రి
జనరాష్ట్రోపద్రాభాస్వరమణి ఖచితస్థానులప్పాండుభూభృ

త్తనయుల్ కాంతారవాసాంతరగత దుర్గవస్థాక్రాంతిభూతులై కా్రి
లనటన్ నేనున్ సుఖవార్ధిలలనయు దురటిల్లన్ సరావించితేతన్.

సీ. నినువయ్యుఁ విసపుపాన్యసగ్రోలిచేసె నచేతనఁబూతనా దూతనాతి
నమరాగమిఁకుఁబో ధిమరచెచ్చిబాలకై యాలకైలీలకై యచలమెత్తె
ననిగుల్చికఁసుఁ బెల్లినయించెఁ దద్వధూనంద నాకన్దనా మందనాద
మలయించెనోకుమూఁకలనెల్ల నలగొల్లనవలాల నవలాలననుసఁ గలసె
నందనోపాంగనా పాంగనలినదళస, భాజనవిభాజనకపరిభ్రాజమాన
శుభతనుండయ్యెనే దయాసుస్థిరాత్మ, డక్రమలపత్రి లోచనుండోక్రనాము

సుస్థి సారంభోజాతరాగస్థగిత సురుచిర స్యందనారూఢుడై సం
సారార్ణోగ్రిరావజ్వలనదురుకథా సౌధగంగాఝురీవా
ధ్రాగాధ్రాతా ఘను షడ్ఢ్రమును రణధరాదైత్యరాష్ట్రమనుండిం
దారాన్యుఁడా పృథాపత్యవిహరణ వనప్రాంగణక్షోణిజేరెన్.

క. దళశాలజేరి రక్షకులశాసను, డరదనుడిగి గురుధైర్యభుజా
బలకాలుల నిలజార్జున లలశామని, యాజ్ఞచేఁ బ్రియత నెనరుకొనన్.

క. యమునాత్మభవున కెఱఁగబ్రి, యమునగరాజ్ఞములనెత్తి యయ్యనఘుఁడునె
య్యమునబలుకుఁ గురుపతి యన, యమున వనవాసఖేదమను గతిమయ్యెన్.

శా. వాలక్ష్మీధవుడిట్లుపల్క నసమానప్రౌఢిశౌర్యానల
జ్వాలాదగ్ధవిరోధివంశతతులన్ సర్వంసహా మర్త్యర
క్షాలోలాత్ముల నిట్లుగానవనటన్ గాశిల్లఁగాఁజేసె మి
మ్మేలాయవ్విధి మూరనేర్తునకటా యేనెట్లుసైరించెదన్.

క. అనిపలుమరు నల మరుగె, శ్చిన సుకుమారతయు నొడలజైలునగు కుంతీ
తనయుల విఖ్యాతనయుల, దనసాంత్వనవాక్య మధుర తలఁకేర్చియుటన్.

చ. దరికలుసాంయురాశితరిధర్మజానానతి బూనినన్ సహో
దరినసుహృత్క్రంబ దరదంబ రథంబునవెల్పి వీటికిం
గరమనురాగయుక్తిమను గైకొనితెచ్చి సువర్ణమందిరాం
తరమునఁజేర్చి సౌఖ్యపరతంత్రులనై విలసిల్లనచ్చటన్.

క. అలహాలికిరిజయలీలా, హాలహాలి తొకయనుగుగూఁతురలరు నతనుపూ
ములికి చికురనూతమదవ, దళికిసల్తో, కృంతల్లియునజను లెన్నన్.

క. దాని గమనజితమరాళ, మ్మానిఁ జిరుతనాడు దనకు దానిరుపమసం
ధానిధిహలి బలికెన్ మదియుం, దానిభవత్సుతునకిత్తు నని చెలియలతోన్.

క. కలిప ఁ వాసరముల క, య్యతివవయోరూపలక్ష్మి నత్యద్భుతమై
నతికందమి నానాటికి, మతికిం దమి బొడమె నాకు మదనుం డేఁచన్.

ఉ. బాలశశాంకఫాల నలబాలసురూప వయోరమాలతా
వాలబలారివైభవు డవారితభూరి తరప్రతాపశ్రీ
లాలసమాను డకుణ్ఠయుకులప్రవరుం డొకనాకు నేలశే
శేలహలాంకు వేఁడఁబనిచెం దనపుత్రునకున్ ఘటింపఁగన్.

క. యమలోకతరణికరణీ, త్రిదశశుభాలాపమాధురికి మెచ్చిమదిన్
మదవతినిత్తునని యొఁదా, మొదలిటనూన్నృతమువదలి మూర్ఛితరుండై.

మ. బలరాముం డిటు లూన్నృతం బెడలి శుంభద్రూప లావణ్యధ
న్య లతాంగి కులమాన్య నాత్మసుత హాహా త్రిప్పెన్ గురుశ్రోణిమం
డలనాథాగ్రణి పట్టికీ దలప దానన్ గాఢచింతావ్యథా
విలచిత్తాంబుజ యాసుభద్ర మదియావిర్భూత రోషంబునన్

క. అమ్మనిట నేను దోఁడ్తెని, నెమ్మది భీతిలక గాఢనిశ నెదనుర
త్రమ్ముల్లుగొని భయదారు, న్యమ్మన కడుదెంచినాడవా నతఁడనియెన్.

క. అవరజ శౌరవధాత్రిం ద్రవరజకపటప్రమురోదరము పాండుధరా
ధవపుత్రులకరి వైత్రుల కివిగా త్రుల కటవినివసనార్తి దమయ్యెన్.

క. అకటా యీవిఁటాచలనిక, టాటవి వటముసీడ నివసించె నజాం
డకటాహకుక్షియగు నా, శకటాహితసహజ కిట్టి సంకటమొదవెన్.

చ. అనిదరిసోదరింగదని యఁగ్నుత్రులకుం బ్రియమిల్ల తల్లియుం
గనఁ బరితల్లి యేఁ బలఁకప్రివరోద్భిజుడన్ ఘటోత్కచుం
డనుమును మిమ్మెఱుంగక కడం కదురం బొనరించి నాడ వా
యనుజానితోడ నేగమిది యాత్మ సహించి కృపం గనందగున్.

ఉ. అమ్మ కడింది యమ్మలిక నానగ జేపఁగదమ్మ నీకు వై
వమ్మ కటా మణీమయ నివాసముఁనందు నిజోచితైకకా
ర్యమ్మ కలంకవృత్తి నవయమ్మ ఘటింపఁ జెలుల్ ప్రియానత
ల్పమ్మకరమ్మ సౌఖ్యదకళలన్ గతియింప వసింతు దానికిన్.

చ. అనవిని కిన్కఁబున్నట్టి తెలుఁగంతియు నింటికుమున్న నమ్ముఁడే
దృఢనౌతఁగఁ బుచ్చో ప్రతినఁబట్టితి నబ్బలరాముపట్టినే
వడిఁగొనితెచ్చి వీనికి వివాహముఁజేయుదునంచు నమ్మనీ
యాసుగులఁగూనతెప్పిన మహాత్ములమారిన పాపమొందెదన్.

వ. అని పలికి ఘటోత్కచుండు సగౌరవంబుగా సుభద్రాభిమన్యుల నిజనివాసమ్మునకు దోడ్కొనిచని నీ తద్వృత్తాంతంబు హిడింబకుం దెలిపిన విని సంతసిల్లి యాదియుగారవింప వారలందుల సుఖంబుండిరనిన విని జనమేజయుండు పరమానందకందళితహృదయారవిందుండై యప్పలుకునీందుఁ గవ్వలివృత్తాంతం బెట్టిదనుటయును

మ. క్షితికన్యాధిపపాదపద్మయుగళీ సేవాసదాచార ఘో
రతరామోఘనవరంగరంగ దసిధారాకుట్టనీ యోజితా
యతనానావిమత క్షమారమణరాజ్యశ్రీపురంధ్రీ సమా
శ్రిత గేహాగ్రళి నిత్య సత్య వచనస్థేమాభిరామానఘా.

క. నిరతిశయదానధారా, పరివర్ధితబుధమహీజపటలార్పిత వి
స్ఫురకాళీయకీర్తినిరం, తర సస్యోదయ సువర్ణనగధీరమతీ.

ఉత్సాహ. తపనజామరాగతులిత దానశౌండ వైరిగా
ఢ్వపుల నిజశరాంగనా సువృత్తకుచతటోపగూ
హప్రహృష్టసౌఖ్యకారి బలసమగ్ర బాహుదండ ని
ష్కపటభావ పుషిత సర్వశివధరాసురావళీ

గద్య — ఇతి శ్రీ భ్రమరీమల్లికార్జున కరుణాకటాక్ష వీక్షాలబ్ధ సరస
సాహిత్యధౌరేయ కౌశికగోత్ర పవిత్ర మంగళగిరి నరస
యామాత్యపౌత్ర తిమ్మయామాత్యపుత్ర సుజనవిధేయ
ఆనందనామధేయ ప్రణీతంబైన విజయనందన
విలాసంబను మహాప్రబంధంబు నందు
ద్వితీయాశ్వాసము.

శ్రీ. శ్రీ. శ్రీ.

——0——

శుభమస్తు.

అవిఘ్నమస్తు

విజయనందనవిలాసము.

———— :o: ————

తృతీయాశ్వాసము.

శ్రీరుచిర సుందరాంబా చారునయన కుముదపూర్ణ చంద్రిక నయశో
గౌరవ వేంకటకృష్ణ జ్యాగమ నేంద్ర ప్రియవేవిహాననరేంద్రా.

వ. అవధరింపు మక్కవిజ్ఞానసంపత్సాంద్రుండగు నప్పైలమునీంద్రుండు జనమేజయ భూవల్లభున కిట్లనియె

మ. వినుముర్వీశ సుభద్రఁ దోడ్కొని నిశావేళన్ భయభ్రాంతిఁ దై
త్యానకవిగ్రహవరేణ్యుఁ డుద్ధతమృగక్రీడాటవీభూమికిం
జని యచ్చోట ఘటోత్కచాలయమునన్ సౌఖ్యాప్తిమై నుంట గూ
ర్తి నెఱింగెన్ హరి యంతటన్ హరి యమాత్యశ్రేణితో నిట్లనున్.

మ. హరియున్ సాత్యకియున్ బృథాసుతులయుం దాసక్తచిత్తుల్ నిరం
తర మస్త్రప్రియకార్య నిర్వహణ తాత్పర్యంబు సంధిల్ల ది
వ్యరథస్థానమున మీఱ శేమరక నేత్యున్ మీఱ నానామణీ
హార వైవాహికవస్తుసంగ్రహణ దీక్షాయాతి నొప్పం గనున్.

మ. అనిన న్వారలనూనకుంకుమహరిద్రామాల్యమాణిక్యకాం
చనభూషాపరిధాన గంధఫలపుష్పద్రవ్యసంభారశో
భనసామగ్రి మనోజ్ఞసంభరిత శుంభత్పేటికావాప్తి నొ
య్యన నై సేసిరి శేషహాగ్రజకృతాజ్ఞాసక్తి శీఘ్రస్థితిన్.

సీ. ఘనబహిర్ద్వార సంఘటితశోభాచారు గారుడాశ్మవిచిత్ర తోరణములఁ
గామినీరచిత ముక్తారంగవల్లికా పరిభాసిమందిర ప్రాంగణముల
ఘనసారమృగమదాగరుసంకుమదగంధ పరిలిప్తవేదికా భవనతతుల
రమణీయచిత్రితారాత్రికాపుత్రికోద్ధృతరత్నకోరక దీపశిఖల
మగకతస్తంభసంబంధపరిణతోచ్ఛ, ఫలసమాన్వితరుచిరరంభాతరుప్ర
కాండ విభ్రాజితోశీరకాయమాన, ములనలరెఁబ్రోలు చూడ్కులకు కెలమిబొడమ.

మ. లలితోద్యన్నిజ పుత్రికా పరిణయాలంకార సంకీర్ణమై
విలసన్నిత్య విచిత్రికాంతిమయమై విద్వత్సుహృద్బాంధవా
కలితంబై బహుశంఖకాహళీ మృదంగధ్వానసంధానమై
హాలభ్యన్మందిరమొప్పెనప్పుడు సురేంద్రాభోగభాగ్యోన్నతిన్

ఉ. ఆహలికిన్ మనీషిజన మర్థిముఖ గ్రహ తారయుక్తవై
వాహికసన్ముహూర్త శుభవాసర మొక్కటి తెల్పనాతఁడు
త్సాహముతో సువర్ణలిఖితస్ఫుట శోభన హేమపత్రసం
దోహముఁ గౌరవావళికిఁ దోడన పంపెఁ గ్రమక్రమంబునన్.

ఉ. ఆశుభలేఖలూని సరయంబున వచ్చినభూసురాళి కు
ర్వీశముఖుల్ విచిత్రమణిహేమవినిర్మిత భూషణావళీ
పేశలవస్త్రజాల సురభిప్రసవద్రవ చందనిష్ట మృ
ష్టాశన వీటికాదిక సమగ్రసపర్యలఁ దేల్చిరాదృతిన్.

క. తదనంతరంబ దుర్యోధనుండు దుశ్శాసనునితో నిట్లనియె.

చ. అమలగుణుండు లక్ష్మణుని కాహలిపుత్రి వయఃకళాభిరూ
ప్యమహితవిగ్రహం బరిణయం బొనరింపఁగ నిశ్చయించి నా
ర మని శుభార్ధపత్రికలు వ్రాసియశేష వసుంధరాధిప
ప్రముఖుల కీక్షణంబునన పంపఁదగున్ దగువారిచేననన్.

ఉ. మానితసంభ్రమోద్యమ సమగ్రత నంత శుభార్ధవర్ణసం
ధానసువర్ణపత్రములు దవ్వులనున్న మహీతలేశ సం
తానము గూర్చి పంపిన నఖండ ఖలక్షితిపాలకుల్ దదీ
యానుమతంబు గోరి సచివాత్మజ బంధుసుహృత్సమేతులై.

మ. అనఘోద్యద్ద్రవమాననీయతపనీయామూల్య నానావినూ
తనమాణిక్య విచిత్రితాభరణ వస్త్రవ్రాతముల్ రూపయా

వనశోభాన్వితమోహి సుమన్త్రదగజాశ్వస్యందనచ్ఛత్రశో
భనసన్మాత్రకరములు వచ్చిరి మహీపాలుర్ ప్రహర్షంబునన్.

చ. అతులరథద్విపాశ్వముఖ యానములెక్కి చతుస్సముద్రము
ద్రితమహిఁ గల్గురాజు లరుదెంచినవారల రాజరాజునా
నతిఁగురువంద రత్నసదనంబులఁ గాంచనచంద్రశాలికా
తతుల వసింపఁజేసిరి పదంపడి భానుతనూజసౌబలుల్.

గీ. కరముసంతసమున గురురాజవరువను, మతిఁబురోహితాప్తవితతి సగసి
జాస్త్రరూపశాలి నాలక్ష్మణకుమారు, హృద్యముగనలంకరించె నంత

సీ. భూరిమందర నగంబుల సమున్నతులు మెచ్చని భవ్యమణిమయస్యందనములఁ
గతబంతశుండాలనికరంబులాపు నుల్లసనాదుకదంతావళవ్రజములఁ
బత్రిసహితరథపంక్తిరథ్యజవంబు నిరసించుకాశ్మీర తురగతతులఁ
బిగువుమొత్తంబు కడిమి నెగ్గులుబల్కు జాతెను బహుభటజాలకముల
బటునగాకూలకరవాల పరశుచక్రి, ముఖాఖిల చండసాధనంబుల సమగ్ర
చారుదక్షమున్త్రులశేషలోకపాల, రాజిబలుమెప్ప నప్పురా రాజధాని.

మ. పరిణతాశేషమహీశ శేఖరమకుటాగ్ర స్వర్ణరత్నచ్ఛటా
ఘృణిని రాజితపాదపద్ముఁడు ధరిత్రీలోకరక్షాకళా
చణుఁడు కౌరవరాజు భవ్యసుషమా సౌభాగ్యవన్మూర్తుల
తఁడు నాకోహితుఁజేసె నంతటగజస్కంధంబున న్భూరియున్.

మ. ఇది నెక్కించియు నిట్లు పెండ్లి కొమరు న్గంగాత్మజద్రోణభా
స్కరపుత్రాదిద్యుభిలాప్త బాంధుజనసంఘాతంబు మత్తద్విపా
శ్వరథారూఢిఁ జెలంగి తోడనడవఁ గాంజాచక్షుజంగధ్వజం
బు రథోత్తంసము నెక్కి శౌరి లువెడలె న్భూరిపరీవారంబునన్.

శా. ఆసుయోధనుఁడిట్లు గతిం జనియె సైన్యాన్వితుండై రత్నశో
భాదీప్తోన్నత సౌధజాలక చరత్పౌరాంగనాత్యుత్సవ
శ్రీదైవారఁగఁ జల్లుమౌక్తికము లాశీరక్షతుల్ మార్గమ
ర్యాదాశాసనవేత్రిభృన్నికర సంరావంబు శోభిల్లఁగన్.

వ. అయ్యవసరంబున.

సీ. తతవందిమాగధనుతుల పెల్లడగించు నభిరామశంఖకాహళరవంబు
లభిరామశంఖకాహళరవంబుల మీఱు జవనాశ్వనికరహేషారవంబు

జవనాశ్వనికర హేషారవంబులఁ జెమ్మ్రొ పృథుమదద్విపఘటాబృంహితములు
బృథుమదద్విపఘటా బృంహితంబగనూదె భేరికాభూంకారరవము
ఘోరిక్యదిదృశ భేరికాభూరినినద, సహితసైనిక బిరుదవాదసరిసంగ
ఘోషము ల సర్వదిక్తటీకుహరదళన, పాటవములయ్యెఁ గురుమహీపాలుసేన.

సీ. బహుసానుశృంగప్రపాతకందరదరీ పరిశోభితాఖర్వ పర్వతముల
రమణీయ కమలకైరవసౌరభమిళద్వి నిర్మలాంభఃపూరనిర్ఝరముల
లలితలతాపుష్పఫలపల్లవపరాగ బంధురకాంతార పావనముల
ధర్మనిర్మితఘన ప్రాసాదగోపుర భవనకుడ్యవిశాలపట్టణముల
భీమకాంతారణ్యతలములఁగాన్పించుచును, రక్తపులుఁగుసశబరకిరాతవాస
ముల సరణిఁగన్గొనుచు మహితలవిభుండు, సనియె నిజపుత్రి పరిణయోత్సాహలీల.

మ. అరుదై మీఱు చమూసమూహ చరణవ్యాధూతనీరంధ్ర ధా
త్రిరజోంధీకృత రోదసీకుహరుఁడై పృథ్వీభృదార్యాప్త సో
దరబంధూత్కరముల్ భజింప నిటులద్ధాత్రీతలస్వామి వ
చ్చెనవేతెంచు విధంబుఁ జారతతివేవిప్పన్ముదంబొప్పఁగన్.

వ. ఆకర్ణించి యత్యంత సంతోషకాన్వితుండై సమిలంబానకుం డాప్తపురోహితా మాత్యజనంబులుఁ బుత్తెంచిన నాగరభిముఖంబుగాఁ బరతెంచి సుయోధన భీష్మ ద్రోణ, కృపాశ్వత్థామ, బాహ్లిక, సోమదత్త, భూరిశ్రవ, శకుని, దుశ్శాసన, కర్ణ ప్రభృతి సకలరాజలోకంబును సబహుమానంబుగా ద్వారకానగరంబునకుఁ దోడ్కొనివచ్చి జాంబూనదమణిమయ ప్రాసాదశిరోగృహ వివిధభవనమంటపసభాంగణ ప్రదేశంబుల విడియించి తత్తదర్హ సామజాశ్వ వీరభట పరిజనంబుల నుచితప్రదేశంబుల నుండనియమించి వేఱువేఱనంతర మరుచిమదమృతాన్నపూప దధిమధుఘృత పలల నారికేళ కదళికాబదరీఖర్జూర జంబీరపనసాది నానావిశేషఫల కుసుమాంగరాగ తాంబూల శయనాద్యుపచార బాహుళ్యంబునఁ బరితృప్తచిత్తులంజేసి వారలు కన్యత్ర సత్వరంబుగా నరుదెంచి తారుసుయోధనాది రాజబంధుజనంబుల సత్కరించిన తెఱంగు సవిస్తరంబుగా విన్నవించిన నుత్సహించి బలభద్రుండు లగ్నావసరంబు నిరీక్షించుచుండె నంత.

మ. అమితానంగశతారశాతవిశిఖవ్యావిద్ధచిత్తాబ్జయై
శ్రమలాపాంగశ్రీ కూర్మిపుత్రి శశిరేఖామానినీలోక ర

త్నము చింతాపగతన్ గిరీటితనయోద్యద్రూపలావణ్య వ
ద్రిమణీగాంగ విభావిచిత్రఫలకప్రాజిష్ణుదక్షాక్షయై.

మ. అలకుందోట్టంక రంజ్జసంభరిత ముక్త్యఖిర మస్మత్సఖీ
కులరత్నంబున కిచ్చునాఁడు మదికోర్కుల్మిండి దైవారఁగా
సోలపుంజూపుల నీవుజూచిన మనోజ్ఞాండిండ్లఁ దివ్రారిసుగా
ర్భులనన్నాక్రిష్ణ వహింపఁజేయ నసమర్థుండంచు నూహించితిన్.

చ. నిరతిశయానురాగమున నీకుఁబ్రియాచరణం బొనర్పఁ సు
స్థిరమతిఁగోరుచుండు నను ద్రిమ్మరిమారునిబారిఁద్రోచి యే
కరణిసుభద్రఁబోడుకొని కావకునేగితి పింతనిర్దయా
పరతవహించి తీవ్రవిరహా భారపయోనిధి నెట్లుదాఁటుదున్.

ఉ. ఇమ్మహిఁగల్గు భూరమణ బృందమునందొకఁడైన నీకుమా
పమ్మున నిక్రమస్ఫురణ భవ్యకళామహిమన్ సునీతి సా
మ్యమ్మువహింపఁజాలఁడని యంటినాప్రేమ మదీయ చిత్తప
ద్మమ్మున నిన్నుఁగోరితిగదా తగ దారడిఁబెట్టనేగతిన్.

ఉ. అంబురుహాస్త్రు యత్తతనయాబ్జరిపు ప్రతిమాననూనని
యాయత్వదీయ రూపమహిమాతిశయంబు మదీయమాన
సాబ్జంబున నాటియున్నది నిజంబుగఁ దానజనించుమోహతా
పంబు ప్రియా యెటుల స్సహింపఁజాలఁ బ్రియా నేమిసేయుదున్.

మ. శిశుపాలాదినృపాలుగ న్నృపములలోఁ జింతింపకాకృష్ణ
శశిబింబాస్య హరిస్వరించుకరణిన్ సౌభాగ్య వర్ధిష్ణుమా
ర శిఖాగ్రత్నము నిన్నుగాని యొరుఁజేరన్వారిదాంభస్స్పృగో
వశసారంగము పల్వలాదకముఁ ద్రావంగోరునే నెమ్మనిన్.

చ. అనిమిషరాజవహ్ని నమనాంబుధిరాజుల నున్నభైమి శే
ఖానమురులాన కకుత్సుమకోమలి నైషధుఁ జే దగాని యం
దునొకని దావరించెనె కనుంగొన సత్కులజాతయైన మా
నిని మునుగోరునట్టివరుని స్వరియింపక యన్యుఁ జెందునే.

చ. కటకటకంతుబాణశిఖి గాఁనెడున న్ననుదాగియుంకెఁ గాఁ
గిటఁగబియుంచి నావిరహ ఖేదముఁ బాపదలంపవేలరా

కటికిమసంబునం బిలువఁగా నొక మాటును మాఱుఁబల్కవే
మిటికిటు లాలిగాఁ గనుట మేరయె నీకు నృపాలనందనా.

ఉ. నామదిలోనఁ బాయ దొకనాటికి నీపయి మోహ మగ్గలం
బై మురగర్వభంజనుని యన్న తలంచిన యట్టి కౌరవ
మ్ముమహిళేంద్రి మానుఁడనఁగా నగఁ జెంతటివాఁడటుండ ని
మ్మాత్మ మదనాద్రిభిత్సుతులకైనను నేఁగడకంటఁ జూతునే

ఉ. రాగరసంబుపై ననుఁ గరఁగ్రాణం బోసరించి యిష్టసం
భోగ సమృద్ధిసంపదలఁ బొల్పు వహింపఁగఁ జేయవేని నే
నీగురుమిత్రబాంధవ సుహృజ్జనము న్వెలిగండఁగాఁ దను
త్యాగము జేయుదాన సుఖినై విలసిల్లుము గాక నీవిలన్.

ఉ. కప్పగనిండ్ల చిత్రఫలకంబెదఁ జేర్చి మెఱుఁగుపోఁగ క
న్నెప్పలబాష్పముల్ దొరఁగ నిర్భరమోహవిషాదమాత్మలో
నుప్పతిల న్నృపాలసుతు నూరక సారెకు నట్లు నూరన
య్యొప్పులకుప్పఁ గన్గొని ప్రియోక్తులఁ బల్కరి బోటికత్తియల్.

మ. తలిరుంగైదువజోదుజోడగు తనూతారుణ్యలావణ్యశీ
లల ధన్యుం డభిమన్యుఁ డట్టి సుగుణాలంకారునిం దోడ్తెచ్చి వెం
గలి మైనన్నిరుఁ గూర్పఁగా నిపుడు సంకల్పించె నీతండ్రి నా
గలి దాల్ప విప్రద్విక్రత్యమెట్టిదోయెఱుంగ న్నక్క మోహాత్మికిన్.

ఉ. రాజకుమారులందు దితనిరామలయందలి నిన్ను నూన వి
భ్రాజిత రూపలక్షణ ధురంధరతా మహనీయవిగ్రహుల్
గాఁజని ముంపఁజేసి తగులాటముఁ జేయఁగఁ జూడకిప్పుడీ
యోజనలందు నక్రమమయోనిన దూరవగుంగుమారికా.

చ. అతులితరూపలక్షణ సమన్విత విగ్రహుఁ డర్జునాత్మజుం
డతఁడనకాని వేరొకనరాధిప పుత్రుఁ బరిగ్రహింప నం
చలినియమంబు జేయఁదగదమ్మ స్వతంత్రతగల్గనేర దిం
దతివల కిద్ధరన్మగఁగనా దలిదండ్రుల యాజ్ఞచొప్పునన్.

చ. నిరతము పార్థనందనుఁడు నీవు బరస్పరమైత్రి మానసము
న్నగభిత యట్లభేదగతి శోభిల నెన్నఁడు జూడు లోచనాం

బురుహములు త్వత్కళత్వమునఁ బొంగునొ యానిదు దలంచుచుండు మ
త్సురుచిరవాఙ్నితం బెడలఁ దోఁచె విధాత కఠోరచిత్తుఁడై.

చ. అనికలకంఠకంఠరుతి ప్రియంబుననమ్మృగరాజమధ్య న
కుఁగనగరియించి సోగకనుగోనల బాష్పములొత్తి పార్థనం
దనుఁ జనితానురాగరసతత్పరవృత్తిఁ దలంగి నెమ్మది
న్ఘనములపోక తండ్రిమదికోరిక బూఁదగ న్ప్రియంబునన్.

క. అని చెలికత్తియ లివ్విధ, మున నాశ్వాసింప గనులముఖి గుండియ ఝ
ల్లున బాష్పంబులు జలజల, గనుదమ్ములఁ దొఱఁగి సఖులగని యిట్లనియెన్.

చ. ఒరులకు నాలకింపసమయోచితసమ్మదసూచకమ్మలై
పరగుశరత్ప్రఫుల్లశతపత్రవిలోచనలార యుక్తివై
ఖరులివి మత్సరోంబురుహకౌతుకసంగ్రహనప్రభావత
త్పరములు గావు జెంపు తలఁపన్ప్రతికోటకిసూచి కాగ్రిముల్.

క. మున్నొక వరరాగరసో, త్పన్నతఁ గామించి యతనిఁ బాసి తుదిమది
న్నన్నుత శుభశౌశీల్యగు, నున్నత తానెలకొను నొండొక వరునిన్.

ఉ. కాంతమనంబునందు మును గైకొనఁ గోరినవాని వీడి వి
భ్రాంతి విప్రియాంతరగ స్పృహఁ జాల్పడి బంధుజనంబులోన నా
వంతయు లజ్జలేక వెలిపానక సర్వజనాపవాద సం
క్రాంతికి భూమిలో మెలఁగుకంటెను మేను దొఱంగు టొప్పదే.

ఉ. వేడుక గేశవాదియదువీరులు మీరు వినంగ శైశవ
క్రీడ మెలంగునాడు శశిరేఖ దలంప సుభద్రపుత్త్రకి
షోడగు వీడటంచు మనోభవుడంచు ప్రియంబు పైరి తా
నాఁడె నిలిమలి యిపుడన్యున కిచ్చిన నేవరింతునే.

చ. అమరపతిప్రియాత్మజుని కాత్మసహోదరియా సుభద్రికున్
గొమరుఁడు గంతుచైత్రనలకూబరవిగ్రహసన్నిభుండు సరిం
దమఁడభిమన్యుఁ డట్టిగుణధాముని రోసి సుయోధనాత్మజున్
రమణునిఁ జేయఁ జూచె బలరాముఁడు నా కవివేకి గాఁడొకో.

క. గురుఁడైన నేమి సత్య, స్ఫురణ మెడలి చెనఁటిపథముఁ బోయిన నిహమున
బరమున్ బాసియు దుర్భర, దురితాస్పదుఁ డగుచు దూషితుఁడు గాకున్నే.

క. సకలాగమవేత్త యగా దే, వకళంకుఁడు కాంతినిసుగతిసైఖరి వినవే
ల్లక కురుపతికుట్టరికము, నకుఁ బూనిచెప్పఁ గ వెనుఁదీనాఁడగడో కో ప్రా.

క. ఆర్యానకుం జనసమ్మత, కార్యాపగతైకదీక్షుఁ డైకొనినయశో
ధుర్యాన కరచేయుంచున, వార్యసుగతి యుండుఁ జెలువ వాదించు శ్రుతుల్.

మ. యదువంశంబునఁ బుట్టి కంసముఖదైత్యధ్వంసనాటోపసం
పద శిష్టావనదీక్షఁ బెంపెసఁగు గోపాలుండు తమ్ముండుగాఁ
దిరిగెన్ స్వైశ్వర్యమునం దనర్చు హరియీరీతిన్ మృషావాదిగా
నుదితంబీయసకీర్తి యొప్పటికిఁ బాయుం ధాత్రి నూహింపగన్.

క. నుతికాస్పదుఁడైతనసూ, నృతవచనములపుఁడ్గా హరిశ్చంద్రమహీ
పతికిఁ జెలఁగాక గోపక, సుతునకు నలవడునె యంతసుకృతియే తలఁపన్.

చ. అకటమహోత్తరంబయిన యాదవవంశమునం జనించి ము
న్నొకనివరింపఁ గోరి తుది నొక్కనిఁ జైకొని తండ్రిదుర్నయం
బుకలేన నంచు నెల్లరులు మూకలుగట్టి యనేకభంగులం
బకపకనవ్వ చుండఁగఁ దర్పము దలవంచికొనంగ నోచితిన్.

చ. హరిపయినల్గ్రానాలాగ్రాని భయంపడ కర్ధనిశీధనిన్ వనా
కులమణి గల్గి దోసుకొని ఘోరమృగాకులమైన కానన
స్థలికి నరాత్మజుండరుగజాడ నెఱింగినదోష నేగనే
జలరుహమిత్రు పాత్రుడల ర జాలకపోయెుదు భాయాచామ్వృనన్.

సీ. హరినీలములకంటె నతిశయశ్రీగాంచి నెరిమించు వాని పెన్నెరుల సొబగు
శశిబింబమునకంటె శగజంపుజిగిబూని నలువొందు వాని లేనగుమొగంబు
శతపత్రములకంటెఁ జాకచక్యముగల్గి వెలయు వానికటాక్షవీక్షణములు
మెఱుఁగుచేరువకంటె నొరపుకల్మివహించి కరుకొత్తు వాని నిద్దంపు వాలి
నింకులిం బాస్యలాగ యీనృశమనోజ్ఞ, నవవయోరూపశుభలక్షణ స్ఫురిప్త
మూర్తి సౌభద్రుఁ గాక యామోదగరిమ, నాది యేనేల పుడమి నన్యుని వరింతు

ఉ. ఆనవింటెదంట కేనర్హుఁడైనతనూరమణీయరూపశో
భానిధి యంతరంగమున భాయనికూర్మి బరిగ్రహించి సాం
ద్రానుపమానభోగమహిమాతిశయంబున దెల్పడేని మ
న్మానినిరూపలక్షణగుణంబులు నిష్ఫలముల్ దలఁపగన్,

ఉ. ఎన్నఁడు జూడఁగల్గునొ మృగేక్షణలార! నృపాలమౌళివా
ల్గన్నులు ముద్దునెమ్మొగము లాలితయానము గప్పుఁబెన్నెరుల్
సన్నపుగౌను మిన్నగభుజంబులు గోమలపాణియుగ్మమున్
గన్నులసమ్మదాశ్రువులు గ్రమ్మఁగ మైపులకింప సొంపునన్.

ఉ. కిన్నరయక్షకింపురుష ఖేచరరాజకుమారకోటి కా
సన్నుతమూర్తి రూపగుణసాహసధైర్య కళావివేకముల్
జెన్నుగ నెంచు మున్నొరులు సెప్పఁగ నాదరమంది వీనులన్
విన్నది లేదు వానికి భువిం గలరాజులు సాటివత్తురే

ఉ. ఏటికి నీయమూల్యమణి హేమవిచిత్రవిభూషణవ్రజం
బేటికి నీయ·ంతివయ సేటికి నీఘనసారచందనం
బేటికి నీసుమోపవన మేటికి నీశుకశారికాకులం
బేటికి వానిఁగూడి రమియింపని చల్వ మదేటికారయన్.

సీ. అనుపమామూల్య కళ్యాణనానాదివ్య మాణిక్యమయసౌధ మందిరముల
సురభిపాకపుతా సుమపల్లవపరాగ రమణీయకేళికా రామసరణి
రాజీవకుముద సౌరభవాసమాకీర్ణ సురుచిరామృత ఝరీసరసిపాళి
తటకన్నకోరకోత్క్రటకీపికావళీ కమనీయకృతకాద్రి కందరముల
బ్రియవయస్యలార మృగలోచనామన్మథుని సుధదృష్టినైనసి నామ
నోరధంబులెల్ల నీరకరత్త్రగా, విహరణంబు సలుప వేడ్క్రపడుదు

సీ. శ్రీవత్సకౌస్తుభశ్రీయము పెన్నురమొక్క హరి'ఛాయని రమాతరుణికరణి
సంతానతరువరచ్ఛాయ నగారాతితో మెలంగు శచీవధూటిమాడ్కి
సదమలానవపద్మ సదనాభిరామమై నగునిసా త్త్రిశలని వాణి కరణి
గలధౌతశిఖరిపై నెలదాల్పు వేల్పుతో సుఖమొందుగట్టుఁగా చూలికీతి
మానితశ్రీనిధిని సుధర్మ్యమునఁగాంగ, సహితుజతురాస్యసగ్వల్లు సవ్యసాచి
పుత్త్రి వరించి యున్నాభోగసరణి, వర్తిలుదుగాని వేరొక వరుసదలప.

చ. అనవిని నెచ్చెలుల్ బలికి రత్తతి యాదృఢనిశ్చయంబు నీ
కనుచిత మాపృలింబరిపు నాత్మకునట్టి ప్రియంబు తద్విధం
బునకొడఁబాటుగామి నిను భూజనమాడిక నొందఁజేయఁగా
ననలినలోచనా కుకుజన ప్రభమాలి వరింపఁగాఁదగున్.

చ. సకలవసుంధరారమణ సాంద్రశిరోమకుటాగ్ర రత్నకో
రకరుచి శోభితాంఘ్రి కురురాజు తదీయసుతుండు గ్రీడిప
ట్టి కితఁ డర్హుఁడైనవాఁ డపరిస్ఫుటీకృత రూపవయోవిలాసధై
ర్యకళల నట్లు గావున గరగ్రహణం బొనరింపు టొప్పు నే.

ఉ. నేర్పున నిట్లు నెచ్చెలులనేకవిధంబుల బోధసేయఁగా
దర్పకశాతబాణ వితతక్షతికిన్ నిజమానసాంబుజం
బర్పణజేసి పార్థతనయానుగతాతిశయానురక్తిని
ట్టూర్పులు పుచ్చుచున్ బలుకకూరక యుంగ్త్రలియుండె నత్తతిన్.

ఉ. ఆజలజాతరాగమణిహర్మ్యతలంబున కేగుదెంచె వి
భ్రాజితదేహసంపద శరద్ఘనరాజికి వన్నె బెట్టవీ
ణాజనితస్వరంబు హరినామకథారచనాను గీతికా
శ్రీజెలువొంద నారదఋషిప్రవరుండు ముదుజ్జ్వలంబునన్.

ఉ. వచ్చిన జూచి యంత చెలువల్ వెసలేచి నమస్కరించి లో
హోచ్ఛ్రవభక్తి నొక్క మణిహేమవినిర్మితపీఠిఁ బిల్చి పై
యచ్చుగ నాని బల్కిరనఘా మహనీయతపఃప్రభావ నీ
విచ్చటి కేగుదెంచుట నభీష్టము లింక ఫలించు నింతికిన్.

క. నావిని పరమమునీంద్రుం డావెలదుల కిట్టులనియె నంభోజమరం
దావిర్భూతమధురతా, శ్రీవిలసితవచనచాతురీ భణితిమెయిన్.

క. గానములపోల్కి మనోహర, తనురూపవయోవిలాసధన్య యిది మనం
బున వగగొని నేమి తం. బనియజ్ఞాపోలెమ రియు నాతిం డనియెన్.

చ. హరిచతురంబురాశి రశనాధిపమౌళి సుతున్ జయంతకాం
తులసితరూపలక్షణయుతున్ సమకూరిచి పెండ్లిఁ జేయఁగా
దలఁచుట గౌతుకాతిశయ తల్పెరతన్ దగువేళగాని తా
య్యాలియుడరూనునట్టి సమయం బిది గాదు తలంచి చూడఁగన్.

మ. జగతిన్ గన్నెలు రూపయౌవనకళాసామగ్రి నానాటికే
బగలాత్మప్రియసంగమోత్సవ రసప్రాలంబులై కోరిక
ల్జిగురొత్తన్ మణిభూషణాంబర సుమాలేపాదులన్ బొల్పెసం
గగ దానిట్లుమరందతేఁగభరసంగ్రస్తాత్మగా నేటికిన్.

చ. సొగసు మెఱుంగు మేల్పవలసొమ్ములు పెట్టి కటిస్థలంబునన్
జిగిదొలఁకొత్తగాఁ బసిడిచేలము దాల్చి యుదారసౌరభం
బగు కుసుమాంగరాగలసితాంగకయై చెలియుప్పగిన్న సో
యగమునఁ గొప్పెఁ బెండ్లికొమరాలయి చెన్నలరారఁబోలదే,

క. అనిసరసప్రమోదపగస వ, చన రచనలఁ గోత్రమెచ్చి శశిరేఖసఖీ
జనతతిఁ దగునొక పౌరంధ్రాం, గనకేల్గవమొగిచి కౌతుకంబునఁ బలికెన్.

గీ. హరికిఁ జెల్లెలు నలసుభద్రాసుతుల క, నుఁగు కొమరుఁడు నలజయంతాంగభవ స
మానమానిత సుకుమార తానవద్య, హృద్యవిగ్రహుఁ డభిమన్యుఁ డెంచి చూడ.

ఉ. అన్నహా నీదురూప మహిమాయతికిన్ మృగరాజమధ్య భా
ల్యమ్మున నెమ్మిఁ బెంపెసఁగ బెండ్లి యొనర్చెదనంచు బంధువ
ర్గమ్ము మురారియుఁ దొలుత గలనాఁడు వినంగ నొక్కనా
డిమ్ములఁ బల్కె నాహరి మృగేక్షణ దాచితినాఁడు నాటికిన్.

చ. దినములు పెండ్లి సేయుటకుఁ బట్టుగఁ దద్రిశేఖరా
యతశశిరేఖ యాపరుచిరాననఁ జాలిఁ బొరలు దర్పణం
బనుచుచిరాలవాలమున నంకురితంబగు సన్నుతోచితం
దనయతానురాగలత నాపటిష్ఠదినాల చెన్నొందుటన్.

ఉ. ఆభువనైకరూప రుచిరాంగుని దక్కఁగ నన్యుఁడైన ధా
త్రీభుజునిన్ గ్రహింపనని దీక్షవహించియునంగశాస్త్రసం
క్షోభితమానసాబ్జ యగుచున్నవగన్నులఁ బోయెనాతఁడొప్పెద్రిభా
శోభనగాత్రి కూరుచవిఁ జూచుచు కన్నవలపుఁ జెందెడి యున్.

చ. విను మునిసార్వభౌమ గుణవిశ్రుతుఁడా హలపాణి యుప్పుడ
